సాక్షి గుంటూరు

ఆదివారం : 18 : జూన్ : 2023



ఫోర్టిఫైడ్ రైస్‌తో చక్కని ఆరోగ్యం

గుంటూరు వెస్ట్: జిల్లా ప్రజలకు వచ్చే నెల మొదటి నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం అందిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ తెలిపారు. శనివారం పోస్టర్‌ను విడుదల చేశారు.



అమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి

పిట్టలవానిపాలెం: చందోలు బగళాముఖి అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని శనివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి సుబ్బారెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



తిరుపతమ్మ ఆదాయం

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మకు భక్తులు హుండీల ద్వారా రూ.1.40 కోట్లకు పైగా నగదును కానుకలు, మొక్కుబడుల రూపంలో సమర్పించారు.

న్యూస్‌రీల్

హాస్టళ్లలో వసతులు మెరుగుపరచండి

నరసరావుపేట ఈస్ట్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. రైల్వేస్టేషన్ సమీపంలోని బాలికల వసతిగృహాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలసి సందర్శించారు. వసతిగృహంలోని వసతులపై ఆరా తీశారు. పాఠశాలలు పునఃప్రారంభమైన దృష్ట్యా వసతిగృహాలను అధికారులు పరిశీలించి తగిన మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. ఈసందర్భంగా వివిధ హాస్టల్స్ వార్డెన్లు కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని కలసి హాస్టళ్లకు కావలసిన మౌలిక వసతులు, మరమ్మతులపై వినతిపత్రం అందచేశారు. దీంతో కలెక్టర్ శివశంకర్ ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి వెంటనే హాస్టల్స్‌ను సందర్శించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏఎస్‌డబ్ల్యూఓ సంతోష్ కుమార్, వార్డెన్లు పాల్గొన్నారు.

నేడు ఎంఈఓ-2 పోస్టులకు కౌన్సెలింగ్

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు కొత్తగా మంజూరు చేసిన 58 రెండవ ఎంఈఓ పోస్టులను భర్తీ చేసేందుకు ఆదివారం ఉదయం 9 గంటలకు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈఓ పి.శైలజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ యాజమాన్యం నుంచి ప్రస్తుతం పని చేస్తున్న ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. సీనియార్టీ జాబితాను www.deoblogspot.com వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.

20 నుంచి వైద్య సిబ్బందికి ..

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుల (ఆర్డీ) కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులకు ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జనరల్ ట్రాన్స్‌ఫర్ కౌన్సెలింగ్ జరుగుతోందని ఆర్డీ డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ తెలిపారు. తొలుత 19 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలని సర్క్యులర్ ఇచ్చినప్పటికీ ఆరోజు స్పందన కార్యక్రమం ఉండటం వల్ల 20 నుంచి 22వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 579 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు ఆఫీస్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, పీఎంఓ, రేడియోగ్రాఫర్లకు కౌన్సెలింగ్ జరుగుతోందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పీఎస్‌ఓ, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ సూపర్‌వైజర్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంపీహెచ్‌ఎస్ (ఫీమేల్స్) కు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. 21వ తేదీ ఉదయం ఫార్మాశిస్టులు గ్రేడ్-2, హెడ్‌నర్సులు, మధ్యాహ్నం స్టాఫ్‌నర్సులకు.. 22వ తేదీ ఉదయం హెల్త్ ఎడ్యుకేటర్, ఎంపీహెచ్‌ఓ, పీహెచ్‌ఎన్‌లకు, మధ్యాహ్నం ఎంపీహెచ్‌ఎస్(మేల్)కు కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.

24న ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఈనెల 24వ తేదీన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి తెలిపారు. ఇప్పటి వరకు ఆర్ట్స్ కళాశాలలో పలు కోర్సులు చదివి దేశ విదేశాలలో పలు రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారన్నారు. వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, యూనివర్సిటీ ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1800, గరిష్ట ధర రూ.3300, మోడల్ ధర రూ.2400 వరకు పలికింది.

ప్రతిభకు పట్టం

- ఘనంగా జగనన్న ఆణిముత్యాలుకు సన్మానం
- పాఠశాల దశ మొదలు విదేశీ విద్య వరకు పుష్కల అవకాశాలు
- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి
- జిల్లా స్థాయిలో 23 మంది విద్యార్థులకు రూ.8.20 లక్షల నగదు ప్రోత్సాహకాలు పంపిణీ

విద్యకు పరమార్థాన్ని చూపిన సీఎం వైఎస్ జగన్



జిల్లాస్థాయి ఆణిముత్యాలు అవార్డు పొందిన విద్యార్థులతో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కలలో సైతం ఊహించని మార్పులు చూస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం కేవీపీ కాలనీలోని కేఎస్ఆర్‌టీ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాజంలో విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. కనీస వసతులకు నోచుకోని ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు ద్వారా ఆధునికీకరించడం ద్వారా వేలాదిగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల బాట పట్టారని, పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన మెటీరియల్‌తో కూడిన జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశామని చెప్పారు. గుంటూరుజిల్లాలోనే 1,095 పాఠశాలల్లో చదువుతున్న లక్షా 40వేల మంది విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేశామని చెప్పారు. కేఎస్ఆర్‌టీ హైస్కూల్‌ను రూ.1.68కోట్లు, ప్రైమరీ స్కూల్‌ను రూ.21లక్షలతో ప్రభుత్వం ఆధునీకీకరిస్తోందని వివరించారు. ఈనెల 28న నాలుగో విడత జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారని తెలిపారు.

జిల్లా కలెక్టర్‌గా ఆత్మ సంతృప్తితో పని చేస్తున్నా..

టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి వారికి నగదు బహుమతులను అందజేయడం ఒక గొప్ప కార్యక్రమమని, ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్‌గా ఆత్మ సంతృప్తితో బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని అన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యాభివృద్ధి..

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ గతేడాది టెన్త్‌లో ఉత్తీర్ణత శాతం పడిపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వ, జెడ్పీ హైస్కూళ్లలోని సీనియర్ ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ రూపొందించి రూ.62లక్షల జెడ్పీ నిధులతో 36వేల మంది టెన్త్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయించిన ఫలితంగా ఈఏడాది టెన్త్‌లో మంచి ఉత్తీర్ణత నమోదైనట్లు చెప్పారు. అదే విధంగా టెన్త్ విద్యార్థులకు జెడ్పీ నిధులతో అల్పాహారం పంపిణీ చేశామన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పరిపాలన విద్యకు స్వర్ణయుగమని అన్నారు. అమ్మఒడి మొదలు విదేశీ విద్య వరకు ప్రతి ఒక్క కార్యక్రమం సమాజంలో అక్షరాస్యతను పెంచే లక్ష్యంతో ఉందని పేర్కొన్నారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఇంగ్లిష్ మీడియం చదువులతో విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదుగుతున్నారని, ప్రపంచంతో అనుసంధానమయ్యేందుకు ఇంగ్లిష్ భాషా పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. అనంతరం టెన్త్, ఇంటర్మీడియెట్‌లో జిల్లాస్థాయిలో టాపర్లుగా నిలిచిన 23 మంది విద్యార్థులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సన్మానించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల రూపంలో రూ.50వేలు, రూ.30వేలు, రూ.15వేలు చొప్పున మొత్తం రూ.8.20 లక్షలు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పి.పార్వతి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఎం.శేషగిరిరావు, మండెపూడి పురుషోత్తం, గనిక ఝాన్సీ, స్థానిక కార్పొరేటర్ గురవయ్య, డీఈఓ పి.శైలజ, ఎంఈఓ బలిరాం, సమగ్రశిక్ష ఏపీసీ విజయలక్ష్మి, ఉర్దూ డీఐ షేక్ ఖాసిం,హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



597 మార్కులు సాధించిన విద్యార్థి పి.శ్రీనివాసరావుకు రూ.50వేలు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే గిరిధర్, జెడ్పీ చైర్‌పర్సన్, మేయర్

బడి బస్సుపై ప్రత్యేక దృష్టి

- నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు
- జిల్లాలో విస్తృతంగా విద్యాసంస్థల బస్సులపై తనిఖీలు
- మూడు రోజుల్లో 51 కేసులు నమోదు చేసిన రవాణాశాఖ అధికారులు

పట్నంబజారు: విద్యార్థులను నిత్యం ఇంటి నుంచి పాఠశాలలు, కళాశాలలకు తరలించే వాహనాలపై రవాణాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. విస్తృత తనిఖీలు చేపట్టి.. బస్సుల డొల్లతనాన్ని వెలికితీస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి.. కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నారు.

జిల్లాలో మొత్తం 1928 విద్యా సంస్థల బస్సులు ఉన్నాయి. విద్యా సంస్థలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో గత నెల 15వ తేదీ నుంచి ఈ నెల 15 వరకు బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు (ఎఫ్‌సీ), డ్రైవర్ల ఆరోగ్య స్థితిగతులు, బస్సుల్లో నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఏర్పాట్లును రవాణ శాఖ అధికారులు పర్యవేక్షించి అనుమతులు మంజూరు చేశారు. 1928 బస్సుల్లో 1420 బస్సులకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. గుంటూరు 760, తెనాలిలో 260, మంగళగిరిలో 200 బస్సులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 508 బస్సులకు సంబంధించి సుమారు 300పైగా బస్సులు స్క్రాప్ (తుక్కు)కు వేసి ఉంటారని అధికారులు ఒక అభిప్రాయానికి రాగా, సుమారు 200 బస్సులు అనుమతులు పొందలేదని గుర్తించారు.

జిల్లా వ్యాప్తంగా తనిఖీలు...

విద్యా సంస్థలు ప్రారంభమైన క్రమంలో జిల్లా వ్యాప్తంగా రవాణశాఖ ఉప కమిషనర్ షేక్ కరీం నేతృత్వంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవిఐ)లతో తనిఖీలు ప్రారంభించారు. దానిలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 51 కేసులు నమోదు చేయగా, ఎఫ్‌సీ లేనివి 4, లైసెన్స్ లేనివి 7, ఫైర్‌కు సంబంధించి, ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు లేనివి మిగతావి నమోదు చేశారు. కేవలం మూడు రోజుల వ్యవధిలో ఇన్ని కేసులు నమోదు అవ్వటంతోనే అధికారులు తనిఖీలు ఎంత ముమ్మరంగా సాగుతున్నాయో.. అర్థమవుతుంది. నిబంధనలు పాటించకుండా, కనీస సౌకర్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన వస్తువులు లేకుండా విద్యా సంస్థలు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారు.



స్కూల్ బస్సులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

తనిఖీలు కొనసాగిస్తాం..



జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బస్సులపై తనిఖీలు నిత్యం కొనసాగుతూనే ఉంటాయి. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు రోడ్డెక్కితే.. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. ఖచ్చితంగా జరిమానాలు విధించటంతో పాటు కేసులు నమోదు చేస్తాం. చిన్నారుల బంగారు భవిష్యత్తు ఒక డ్రైవర్ చేతిలో ఉందన్న విషయాన్ని గుర్తించాలి. తప్పని సరిగా నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి.

– షేక్ కరీం, డీటీసీ, గుంటూరు జిల్లా

నిబంధనలు ఇవి....

60 సంవత్సరాలు వయసు దాటిన వ్యక్తి డ్రైవింగ్‌కు అనర్హుడు. డ్రైవర్‌కు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖచ్చితంగా ఆరోగ్య పరీక్షలు విధిగా చేయించి, ఆ రికార్డులను భద్రపరచాలి. 5 సంవత్సరాల అనుభవం, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవర్‌లు మాత్రమే అర్హులు. డ్రైవర్‌ల నియామకాన్ని ఆర్టీఓ అధికారులకు తెలియజేయాలి. కళాశాల, స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లితండ్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయటంతో పాటు, ప్రతి నెల వాహనానికి సంబంధించి స్థితిగతలను రిజిష్టర్ చేయటంతో పాటు, ప్రతి వాహనంలో ఫిర్యాదు పుస్తకాన్ని ఉంచాలి. అత్యవసర ద్వారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరం, బ్యాగులు భద్రపరుచుకునే బాక్సులు ఉండాలి. ప్రతి బస్సులో ఒక అటెండర్ ఉండాలి.

నాన్నకు ప్రేమతో...

నేడు అంతర్జాతీయ తండ్రుల దినోత్సవం

నడక నేర్పేవారు నాన్న.. నడవడిక సరిదిద్దేవారు నాన్న.. భుజాలపైకి ఎత్తుకుని లోకం చూపేవారు నాన్న.. బాధ్యతలు భుజాలనెత్తుకుని పైకి తెచ్చేవారు నాన్న.. నవ మాసాలు మోసి కనేది తల్లయితే.. తన చివరి శ్వాస వరకు బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం పరితపించి, శ్రమించేవారు నాన్న. బాధ్యతలు కొండలా నెత్తిన ఉన్నా.. దీర్ఘకాలిక రోగాలు క్షీణింపజేస్తున్నా.. రుణగొణ (అప్పులు, గొడవలు) ధ్వనులు ఎన్ని చుట్టుముట్టినా కంటనీరు రాకుండా, పంటి బిగువున బాధలు భరించి.. తన పిల్లల ఎదుట చెదరని చిరునవ్వును ప్రదర్శించేవారు నాన్న. నేడు అంతర్జాతీయ తండ్రుల దినోత్సవం సందర్భంగా .. – గుంటూరు వెస్ట్



నాన్న కలెక్టర్‌గా చూడాలనుకున్నారు...



తల్లిదండ్రులతో అద్దంకి శ్రీధర్

నేను 4, 5వ తరగతులు చదువుతున్నప్పుడు మా నాన్న గుంటూరు కలెక్టరేట్‌ను నాకు చూపించారు. మన దేశంలో కలెక్టర్ పదవి అన్నిటి కంటే పెద్దదని చెప్పేవారు. కలెక్టర్ కావాలంటే అన్ని క్లాసుల్లోనూ ఫస్ట్ రావాలని సూచించే వారు. ఉత్తమమైన నడవడిక ఉండాలనే వారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఐఏఎస్ సాధించాను. ఆయన మరణం నాకు తీవ్ర వేదనను కలిగించింది. అందుకే నా బిడ్డకు నాన్న పేరు శివరామ కృష్ణ ప్రసాద్ అని పెట్టుకున్నాను. ఎప్పుడూ నన్ను నడిపించే నాన్న నా వెంటే ఉంటారని నా నమ్మకం.

– అద్దంకి శ్రీధర్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టుబాకో బోర్డ్

నాన్నే నా హీరో..





బి.రాజగోపాలరావు,తండ్రి గణపతిరావు

నాన్న గణపతిరావు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసే వారు. నిత్యం ఏదో ఒక పాఠం నాకు నేర్పేవారు. నా ఉన్నత చదువుల కోసం జీతంలో చాలా మొత్తం వినియోగించే వారు. ఆయన స్ఫూర్తితోనే మా మండలం శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసకు తొలి గ్రూప్–1 అధికారిగా ఎంపికయ్యాను. ఆయన నేర్పిన క్రమ శిక్షణ ఎప్పుడూ నాకు శ్రీరామరక్షగా ఉంటుంది. ఎల్లప్పుడూ నాన్నే నా హీరో.

– బి.రాజగోపాలరావు, డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఖజానా కార్యాలయం, గుంటూరు

నాన్నే నా బలం, ఉత్సాహం, స్ఫూర్తి..




తండ్రి మాధవరావుతో జేసీ రాజకుమారి

మాది శ్రీకాకుళంలో ఒక మారుమూల ప్రాంతం. ఆడపిల్లలకు చదువెందుకని భావించే రోజులవి. నా బిడ్డ గొప్ప చదువులు చదవాలని నాన్న కలలుగన్నారు. వాటిని నిజం చేసేందుకు అహర్నిశలు కృషి చేశారు. మా ఎదుగుదల కోసం కష్టించి పనిచేశారు. ఆయనే నా బలం, ఉత్సాహం, స్ఫూర్తి. ఈ రోజు ఐఏఎస్ అధికారిగా ఉన్నానంటే ఆయన కష్టం, నమ్మకమే.. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇప్పుడు అమ్మా, నాన్న లేకపోవడం అత్యంత బాధాకరం. వారి జ్ఞాపకాలు మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి.

– జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్, గుంటూరు

విద్యార్థి హత్య కేసులో నిందితుల అరెస్ట్

- అమర్‌నాథ్ సోదరిని ప్రేమ పేరుతో వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డి
- ఆ విషయమై ప్రశ్నించటంతో కక్ష పెంచుకుని, పథకం ప్రకారం హత్య
- ఇందులో రాజకీయ కోణం లేదు
- హత్యలో నలుగురి ప్రమేయం
- ముగ్గురు అరెస్ట్, ఒకరి కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్ జిందాల్



మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

చెరుకుపల్లి: విద్యార్థి అమర్‌నాథ్ హత్య కేసులో ప్రమేయం ఉన్న నలుగురిపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రాజవోలు గ్రామంలో శుక్రవారం ఉదయం ట్యూషన్‌కు వెళుతున్న ఉప్పాల గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి ఉప్పాల అమర్‌నాథ్‌ను ఒక పథకం ప్రకారం రాజవోలు గ్రామానికి చెందిన పాము వెంకటేశ్వరరెడ్డి (వెంకి) తన స్నేహితులు పాము గోపిరెడ్డి, తుమ్మా సాంబిరెడ్డిలతో పాటు ఆరుంబాక గ్రామానికి చెందిన మద్దెల వీరబాబులతో కలిసి పెట్రోలు పోసి నిప్పంటించి పరారయ్యారన్నారు. మంటల ధాటికి తట్టుకోలేక అమర్‌నాథ్ కేకలు పెట్టగా సమీపంలో ఉన్న వలంటీర్ దొంతుబోయిన రామ్మూర్తిరెడ్డి, పలువురు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వెంటనే అమర్‌నాథ్ బంధువులకు సమాచారం అందించారన్నారు. తీవ్ర గాయాలైన అమర్‌నాథ్‌ను వెంటనే చెరుకుపల్లిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. అమర్‌నాథ్ సోదరిని ప్రేమ పేరుతో వెంకటేశ్వరరెడ్డి వేధింపులకు గురిచేస్తుండటంతో ఇదేమని ప్రశ్నించటం జరిగిందని, దీంతో అమర్‌నాథ్ కుటుంబ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులకు తెలపటం, వెంకటేశ్వరరెడ్డిని అతని కుటుంబ సభ్యులు మందలించటంతో అమర్‌నాథ్‌పై కోపం పెంచుకున్నాడని, దీంతో అమర్‌నాథ్‌ను హత్య చేసేందుకు పథకం వేశాడన్నారు.

రాజకీయాలకు సంబంధం లేదు...

అమర్‌నాథ్ హత్య కేసుకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదని ఎస్పీ తెలిపారు. కేవలం విద్యార్థినిని టీజింగ్ చేస్తున్న కారణంగానే వివాదం చోటు చేసుకుందని తెలిపారు. రెండు కుటుంబాలకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. దీనిపై రాజకీయ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. సంఘటన జరిగిన గంటల వ్యవధిలో కేసును విచారించి, ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. మరో ముద్దాయి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. కేసులో నిందితులపై హత్య కేసుతో పాటు పోక్సో కేసు నమోదు చేయటం జరిగిందని తెలిపారు. సమావేశంలో రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, రేపల్లె రూరల్, వేమూరు సీఐలు శివశంకర్, వెంటేశ్వరరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: విద్యార్థి అమర్‌నాథ్ మృతి ఘటనపై చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

అద్దంకి రూరల్: మహిళలు ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని డీఆర్‌డీఏ పీడీ బీ అర్జున్‌రావు సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జీవనోపాధులపై వీఓఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పీడీ మాట్లాడుతూ వీఏఓలు గ్రామాల్లో పథకానికి అర్హులైన వారిని గుర్తించి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించాలన్నారు. మొండి బకాయిల వసూళ్లపై దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. ఏపీఎంలు, వీఓఏలు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Ag.B.Sc
SPOT ADMISSION
Govt. University-4 Years Course
ICAR Education -No Donation
No EAMCET Rank - 100% Field & Lab
Agri tours- Bank Loan Avalabile
AMARAVATI INSTITUTE OF AGRICULTURE SCIENCE
JKC College Road, Guntur
7989345455, 9393477787

AUTOMOBILES

CAR FOR RENT
■ Ford Figo 2011 మోడల్ కారు Self Drive Rental Monthly Rs.20,000/- కు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. ✆ 89784 65459, ఒంగోలు.

DRIVING SCHOOL
■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్‌చే స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ✆9297309612, 9347807270

EDUCATION
■ Ag. B.Sc - SPOT ADMISSIONS, 4 years, ICAR Education, Govt. University, Bank Loans eligible. Cont: 7989345455, 9393477785

ADMISSIONS
■ ఉచిత విద్య, ఉచిత వసతి SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ANM,GNM, అనస్థీషియా, రేడియోగ్రఫీ,OT,మెడికల్ ఇమేజింగ్,DMLT,మేల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 8885999144

REAL ESTATE
■ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాకాని, గోరంట్ల,లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ఫ్లాట్స్, పొలాలు కోసం సంప్ర: 8639001165, 9849473838

■ గుంటూరు నల్లపాడు హైవే (కొండవీడు-పేరేచర్ల జాతీయ రహదారి) ఆనుకొని వేలంద కాలేజ్ ఎదురు గేటెడ్ కమ్యూనిటీలో తక్షణ నిర్మాణానికి ప్లాట్స్ కలవు. 9573790034, 9644777888

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్టిగేజ్‌లోన్స్,హౌస్ లోన్స్, హౌస్ ప్లాట్స్ ఇప్పించబడును. హౌస్ కన్స్ట్రక్షన్ కూడా చేయబడును✆9848275714

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్చు తరువు, లాం, చలపతి, సాసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■ గుంటూరులో అతి తక్కువ ధరకు అద్దె వచ్చు కమర్షియల్ ప్రాపర్టీస్ &అపార్ట్‌మెంట్స్ చాలా తక్కువ ధరకు ఫ్లాట్‌లు కావలసినవారు హైదరాబాదులో ఫ్లాట్స్ అమ్మదలచిన/కొనదలచిన సంప్ర॥ 9866666669

■ గుంటూరు, శివగంగ కన్‌స్ట్రక్షన్ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు ఆటు ఇటు హోటల్, ఫస్ట్ అర్బన్‌రోడ్డులో ట్రిపుల్ బెడ్రూం ఫ్లాట్‌లు ఫ్లోర్‌కి ఒకటి అమ్మకానికి కలవు. గుంటూరు, గోరంట్ల తూర్పు బజార్ దారి పావయ్య నగర్ 3వ లైన్‌లో 120 గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలవు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర: 9848825956, 9494295654, 7095949243

FLAT FOR SALE
■ ఉండవల్లి సెంటర్‌లో 1250 sft, 45 లక్షలు, 25 లక్షల్లో 650 sft తో 2BHK ఫ్లాట్లు. 136, 145 గజాల ఇండిపెండెంట్ హౌస్ G+1 అమ్మకానికి కలదు. 9666000702

■ గుంటూరు నల్లపాడురోడ్డు, సీతారామ్‌నగర్‌లో చిల్డీస్ Mansion అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.308, 2BHK, 1160 SFT ఉత్తరం ఫేసింగ్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును✆9494308651

■ 1525 Sft 3 BHK Flat, East Facing with Car Parking, Dwaraka Nagar 1st Line, Guntur. Ph : 98661 81235

■ రెడీ టు అక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్. ఆంజనేయ మూర్తి అర్బేడ్. 9885043899

■ Sriya Homes, 8th lane Syamala nagar, Guntur, Flat no.102,1250 Sft @ Rs.4,200/- Per Sft. Ph : 90521 81919, 90520 11919

■ Guntur, Vidyanagar, 1st Line, Little Flower School opp Road, Kamalesh Estate, 1st Floor, 1740 Sft, North - East Corner, Road side, West facing, 2 Car parkings. 3 BHK Flat for sale. Ph: 99663 85621

HOUSE FOR SALE
■ విజయవాడ కాజా టోల్‌ప్లాజా దగ్గర 29 Acer 4BHK, గేటెడ్ కమ్యూనిటీ, రెడీ టూ మూవ్ విల్లాస్ Sft కాస్ట్ 6200/- ఆఫర్ Price 5499/- బ్యాంక్‌లోన్ సదుపాయం. అంజనాద్రి ప్రాజెక్ట్: 7995761086

■ బాపట్లలో నూతనంగా నిర్మించి నటువంటి ఇండిపెండెంట్ గృహాలు అమ్మకమునకు కలవు. వివరాలకు 9441753463, 6302627601

■ తెనాలి గంగానమ్మపేటలో 4 బెడ్ రూమ్ కలిగిన ఇల్లు అమ్మకమునకు కలదు. బస్టాండ్‌కు దగ్గరలో సంప్ర॥ ✆9986170180

■ హరిప్రియ గంగ కన్స్ట్రక్షన్, గుంటూరు, గోరంట్ల నందు తూర్పు బజార్, దారి పావయ్యనగర్ 1వలైను లో 120గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు పడమర ఫేసింగ్ అమ్మకమునకు కలదు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర॥ 9848557213

■ గుంటూరు-నల్లపాడు-అంకిరెడ్డిపాలెం రోడ్‌లో సాయిబాబా గుడి దగ్గర సుదీర్ఘ అనుభవం కలిగిన బిల్డర్ చే 150, 170, 180 చ.గ.లలో ఇండిపెండెంట్ హౌసెస్,విల్లాస్ కట్టించి ఇవ్వబడును. 9848740060

■ GNT నెహ్రూనగర్ 1వలైను, మెయిన్‌రోడ్ నందు నార్త్‌ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్, 2 షాపులు, 8ఫ్లోర్స్, 150 Sq. Yards, Plot size 27x50, అద్దెలు-38000 వచ్చు బిల్డింగ్ అమ్మబడును✆6281532106, 8074205471

■ 100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్ 2వ లైన్, IPD కాలనీ, గుంటూరు. 9110368407

AGRI LAND FOR SALE
■ గుంటూరు - నరసరావుపేట రోడ్ ఫేసింగ్‌తో వేమూలూరిపాడు గ్రామం వద్ద 3 ఎకరాల 33 సెంట్లు క్రషర్ పెట్టిన పొలం అమ్మబడును✆9030116616

LAND FOR SALE
■ పట్టాభిపురం రవీంద్రనగర్ '0' లైనులో యాపిల్ టవర్స్, ఉత్తరం వైపు, తూర్పు ఫేసింగ్ 35.6 X88.1 కొలతలతో 347.3గ॥ స్థలముఅమ్మకమునకుకలదు✆7095186777

■ రేపల్లె పట్టణంలో గురువులరోడ్‌లో N.S.M ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రక్కన తూర్పు ఫేస్ కలిగి అన్ని వసతులతో కూడిన 4 సెంట్ల స్థలం సరసమైన ధరకు అమ్మబడును. 8185890387

■ 4ఎకరాలు అమ్మకానికి - చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామంలో - హైవే బైపాస్‌కు 38.మీ దూరంలో సంప్ర॥ 9492839463

■ For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com

PLOT FOR SALE
■ అమరావతి రోడ్డు లాం చలపతి స్కూల్ ప్రక్కన మెయిన్‌రోడ్ దగ్గరలో 320 చ॥గ॥ స్థలం అమ్మబడును ✆ 8247076950

■ గుంటూరు నుండి 6 కి.మీ. బుడంపాడు వద్ద వెంచర్‌లో 110, 165 చ.గజాల ప్లాట్లు చ.గ. రూ.8,500/- రోడ్ దగ్గర్లో 40, 33 అ.రోడ్స్, కవెంట్. స్పాట్ ఓ. 8317528192

■ గుంటూరు బస్టాండ్ కి కేవలం 4 Kmలో NH-16 దగ్గరలో 200 గజాల ఉడా ప్లాట్ అమ్మకానికి కలదు. 9399397399, 9848555558

■ గుంటూరు చుట్టుగుంట కోదండరామయ్యనగర్ 3వలైను దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥(45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది✆9494600279

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ ఫేస్‌లో పడమర ఫేసింగ్ కలిగిన 146 గజాల (23.5x56 = 146) స్థలం అమ్మకము నకు కలదు✆6305874799

■ నెలకి 10వేలు ఆదాయం 10సం॥రాలు. ఎకరం 15 లక్షలు. కోరుకొండ మేదరమెట్ల హైవేకి జీబిగి దగ్గరలో స్వాధీనబస్ పాటిలిలో ఎకరం 17 లక్షలు. 800 ఎర్రచందనం చెట్లతో కోట్ల ఆదాయం. 8801803689

■ గుంటూరు బస్టాండ్ 1 Km వెంకట్రావు నగర్‌లో ఫ్లాట్ తర్వాతే ఆర్టీసీ కాలనీ వస్తుంది 30X40=133 దక్షిణ ఫేసింగ్ 30 ఫీట్ రోడ్, గజం రేటు 21,500/- Ph: 9491338165

■ గుంటూరు చుట్టుగుంట నుండి హైవే వైపు వెళ్ళు 80 అడుగుల VIPమెయిన్‌రోడ్డు Bosemi ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171చ॥గ॥ (56.90x27.06) ఉత్తరంఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు✆9848590024

■ గుంటూరు, సంపత్‌నగర్, అప్పదాల కంపెనీకి దగ్గరలో తూర్పు మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో 48x57 కొలతలు కలిగిన 300చ.గ ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9848918203

■ గ్రీన్ గోల్డ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ నందు అతి తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ కలవు. ప్రారంభ ధర చ॥గ॥ 2999 వెంచర్ నందు 30అ॥ రోడ్లుకలవు ✆ 8888097999, 6300801289

■ గుంటూరు-విజయవాడ హైవే కాజ దగ్గర CRDA అప్రూవ్డ్ మెగా గేటెడ్ కమ్యూనిటీలో బడ్జెట్‌లో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ కలవు. 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9966666034

■ గుంటూరు మిర్చి యార్డ్ దగ్గర "శ్రీరామ్ నగర్" మెయిన్ రోడ్ ఆనుకొని 450చ॥గ॥ (40X100) ఉత్తరం దక్షిణం గల కమర్షియల్ స్థలం అమ్మకం. సంప్ర: 9397176039.

LEASE / SALE
■ పౌడర్ కోటింగ్ ఫర్నిచర్ ఇండస్ట్రీ (మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న) లీజుకు గాని అమ్మకమునకు గాని కలదు. సెల్. 9885564599

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

LEASE / RENT
■ గుంటూరు నాజ్‌సెంటర్ నందు అన్ని సౌకర్యములు గల 10000 Sft కలిగిన హాస్పిటల్ లీజుకు/అద్దెకు ఇవ్వబడును. Cont ✆9052191411

OLD BUILDING
■ పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగులకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. Cont Babu: 8309522597

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడను, పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొన బడును. 9708290782, 9700442419

TO-LET
■ 2BHK Flat Near JKC Guntur for Family with Car Parking, Amenities. Ph : 9441178265

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
YAGANTI Meadows
INNER RING ROAD, PHASE-II, GUNTUR
3BHK FEW FLATS AVAILABLE
YAGANTI park
FEEL THE BLISS OF NATURE
HAAILAND ROAD, MANGALAGIRI
2 & 3BHK FLATS AVAILABLE
AP RERA: P07260062084
YAGANTI CONSTRUCTIONS
FOR MORE DETAILS, CONTACT:
98481 14442 / 98495 85551

SERVICES

BUSINESS OFFER
■ Get Monthly Income మీ అకౌంట్‌లో పెట్టుబడి పెట్టుకొని నెలకు CASH సంపాదించే అవకాశం మీకు మా సంస్థ నుండి సహకారం లభిస్తుంది. సంప్ర॥ 9603198091

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710.

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను, ఫోన్ : 9034424384

BOREWELLS
■ విజయలక్ష్మి బోర్‌వెల్స్:4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

HEALTH CARE
■ రవి కార్డియాక్ & డయాబెటిక్ కేర్ సెంటర్, పొన్నూరు. గుండెజబ్బులు, జ్వరము, పురుగుమందు, పాముకాటు, స్త్రీల సమస్యలు, I.C.U, వెంటిలేటర్స్, Echo ఫార్మసి, ల్యాబ్, OP ఉ॥ 8 గం॥ నుండి కార్డియాలజీ OP సోమ, బుధ, శుక్ర. 7207370180, Ambulance: 9704005005

MISSING
■ Penugonda Venkateswara Rao S/o Gopala Anjaneyulu, D.No: 2-35-16 2nd floor, MSN Palace, Sakhamuri vari street, Tenali, Guntur Dt. I have passport bearing no. E0354237 and X8197 Authorities Hyderabad. I lost my passport when I am going my house to Sivaji bomma Center by zerox. If any one found Cont: ✆9966170180

MARRAIGE SERVICES
వరుడు కావలెను
■ Hindu మాదిగ / క్రిస్టియన్ 29 సం॥ M.B.B.S/ F.G.C PHCలో పనిచేస్తున్న యువతికి తగిన వరుడు కావలెను. M.B.B.S/ PG వైట్ కలర్ 5.3 ఎత్తు సంప్ర: 9492690456

PEST CONTROL
■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్: 8978672824, 9848131213

WANTED
■ బస్సుడ్రైవర్ కావలెను. బస్సు నడుపుటలో అనుభవం గల డ్రైవర్ సంప్రదించగలరు. తులసీ సీడ్స్, పేరేచర్ల ✆9133642223, 7989622678

■ గుంటూరు, ఏటుకూరు, పేరేచర్ల, విద్యా నగర్ లలో సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. 12గం॥డ్యూటీ ఆకర్షణీయమైనజీతం కలదు✆7386585946, 7386743664

■ టీచర్స్ కావలెను. గుంటూరులోని MG ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-2 నందు గల శ్రీరామ్‌ట్యూషన్స్ నందు 1క్లాస్-10క్లాస్ వరకు బోధించుటకు అనుభవం గల టీచర్స్ కావలెను.✆8712383386

■ గుంటూరుసిటీ కొత్తపేటలోని లక్ష్మీ మెడికల్ ఏజెన్సీస్ నందు పని చేయుటకు P/T, F/T స్టాఫ్ M/F కావలెను ✆9866011863

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్‌బంక్‌నందు పనిచేయుటకు సూపర్ వైజర్స్, పంప్ బాయ్స్ & గార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం✆8555834744

■ కనీసం 5సం॥ అకౌంట్స్ విభాగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్స్ కావలెను. తులసి సీడ్స్ అరండల్‌పేట 4/5 గుంటూరు hr.manager@gmail.com ✆9133642223, 9666111347

■ ఉచితం ఎలక్ట్రీషన్, కంప్యూటర్, English (3నెలలు) నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత హాస్టల్&భోజనం, Age: 18-30సం॥లోపు, Q: SSC, ITI ఆపైన ✆ 9133444985/86/88

■ గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్డు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, బి-ఫార్మసీ, డి-ఫార్మసీ చదివినవారు కావలెను. 9573399265

■ నరసరావుపేట Samsung సర్వీస్ సెంటర్ నందు కంప్యూటర్ వర్క్ చేయుటకు స్త్రీ/పు॥లు కావలెను. అర్హత: Any డిగ్రీ. 8074381919, 9398008785

■ M.P. సుదర్శనం & సన్స్ H.P. పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ /గార్డ్స్ కావలెను. సంప్ర: హిందూ కాలేజి జంక్షన్, గుంటూరు. 8885008882

■ వార్డ్‌మెన్ ఆయా కావలెను. శ్యామలానగర్ లోని డాక్టర్‌గారి ఇంటి దగ్గర పనిచేయుటకు భర్త వార్డ్‌మెన్‌గా భార్య ఆయాగా కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట , గుంటూరు. సం॥ 9398281363, 9618955448

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10th పాస్/ ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 8019520131

■ గుంటూరులో పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ 10 nos లేడీస్ కావలెను. జీతం: 10k-15k, అర్హత:ఇంటర్ & డిగ్రీ 7095495402, 7396400200. ఇంటర్వ్యూ ప్లేస్: శ్రేష్ఠ hr సర్వీసెస్, గుంటూరు.

■ గుంటూరు లోకల్‌లో చదల నివారణ పని చేయుటకు వర్కర్స్ పురుషులు కావలెను. వయసు 18-40, Time: 9am to 6pm. ph: 7013674154

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ వార్డ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. సెల్: 97047 27202, 8367406999, 9553219475

■ Wanted Teacher from 1 to X class for all subjects. Incharges and office staff. Contact: ✆79958 82317, 7842802317

■ Wanted Teachers to teach 1st to V all subjects and 6th to 10th Telugu, Maths and Social subjects, Gunturi varithota, Guntur ✆9052583553

■ Wanted Play School Teacher for creative minds play school, Kalyanam vari street, Kothapet, Near Kotha pet Police station ✆9700936644

■ Wanted English medium teachers to teach NS and Social Studies in a reputed School in Guntur rural. Contact: 9948446523

■ Wanted Full & Part Time Mother teachers Helping Teachers, Care Takers Tiny Tots School, Brundavan Gardens (9491475531) Inner Ring Road (8332834129) Guntur.

■ Wanted Wedding Album Designers Chinnammaye Video Makers, Zinna Tower Center, Guntur. Ph: 8686963359

■ గుంటూరు, బ్రాడీపేట 6/15 నందు లక్ష్మీ మీ సేవలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (పురుషులు) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Q: 10th, ఇంటర్, డిగ్రీ, టైం. ఉ 9.00- సా. 7.00. సంప్ర: 8686815111

■ గుంటూరు మరియు ఒంగోలు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. ఉచిత వసతి సౌకర్యం కలదు. 9866618811, 9866618877

■ Staff Required for Abroad Education Consultancy (USA process Associates Req) Exp: 0-2 Years Interview timing : Tuesday 10 am-4pm Qualification : B.Tech/ MBA Required Salary : 10k to 20k. 9000056466

■ డ్రైవర్లు, టెక్నీషియన్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ ✆9846370090, 8008687038

■ గుంటూరు సిటీ నందు ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16 నుండి 30సం॥ గల పురుషులు, స్త్రీలు కావలెను. జీతం:8000-15000. ఫ్రీ ట్రైనింగ్, Qul:10th-MBA ✆9440353099

■ గుంటూరు కోరిటిపాడు గాంధీ బొమ్మ దగ్గర ఇండిపెండెంట్ డబుల్ B/R తూర్పుఫేసింగ్ ఇల్లు ఫ్యామిలీలకు, ఆఫీసులకు అద్దెకు కలదు. కారు పార్కింగ్ సౌకర్యం కలదు✆7866360870

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కొరకు నిరుద్యోగులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు, వాలంటీర్లుకు గొప్ప అవకాశం. పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్, అధిక ఆదాయం సంపాదించే అవకాశం✆9959157067

■ గుంటూరుసిటీలో 12గం॥ మరియురాజ ఏరియాలో 8గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. ఉ:10th ఆపైన, వ:25-50సం॥, ఆకర్షణీయమైనజీతం, PF, ESIకలదు✆7731884444, 8851589513

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవంను బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 8639636655

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కావలయును. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం కలదు. 9848091341, 9346176356

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం(మేల్)15,000/ - జీతం(ఫీమేల్)12,000/- అర్హత ఇంటర్ పాస్ వయస్సు: 26-35 సం॥ లోపు, చిన్నారిలోకం షోరూమ్, లక్ష్మీపురం, గుంటూరు. సంప్ర॥ 6300435839

■ RRS ఇన్‌ఫ్రా డెవలపర్స్ NRT నందు పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ: డిగ్రీ/MBA, Exp : 0 - 1Yrs, జీ:12,000-20,000, 9542777749

■ లక్ష్మీపురం మెయిన్‌రోడ్, పాత చైతన్య కాలేజ్ ఎదురు, సంప్రదాయ పిండివంటలు స్వీట్ షాప్ నందు పిండివంటలు చేయుటకు మరియు సేల్స్ గర్ల్స్ అనుభవం గల వారు కావలెను. 7396424082

■ సెక్యూరిటీ గార్డ్స్, వార్డు బాయ్స్, ఆయాలు, ఏటుకూరు, గుంటూరు చుట్టుప్రక్కల పనిచేయుటకు కావలెను. మంచిజీతం కలదు✆9030330868

■ చెన్నై అమరన్ సోప్సు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077.

■ Wanted School Staff Head Master-2, English-2, Hindi-2, Maths-1, Science-2, Social-2, PET-1, Non Teaching Office Assistant-2, Drivers-1, Aya-2, Watchman-1, Cont: Bright Kidz Schools, Gorantla & Muthayala Reddy Nagar, Guntur. 7386406839, 7780494333

■ టెలీకాలర్లు, హెచ్.ఆర్. మేనేజర్, సెక్యూరిటీ గార్డులు, Receptionist, హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి. ✆ 63090 55699

■ నర్సులు (ANM, GNM) కావలెను. గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు నర్సులు కావలెను. సం: 9398281363, 9618955448

■ Reliance Health ఇన్సూరెన్స్: అరండల్‌పేట, నందు వర్క్ చేయుటకు సేల్స్‌మేనేజర్స్, ఫ్రాంచైజ్ అడ్వైజర్స్ M/F కావలెను. Qul: 10th-డిగ్రీ, Sal: 10k-50k, 8655952436

■ గుంటూరులోని ఆఫీసు నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 7000/- టైమింగ్స్: 9AM-5PM వ:18-30సం॥ 8686913848, 8978555136, 8978555138

■ Degree / B.Tech చదివి ఖాళీగా ఉన్నట్లయితే MCA Registered Company నందు జాబ్స్ కలవు. Software Jobs and Training కూడా కల్పించబడును. 8142038808.

■ గుంటూరు భారత్‌పేటలో ప్రతిరోజ క్రైస్తవ విజ్ఞాపన ప్రార్థన చేయగల స్త్రీ/పు॥ & కారు డ్రైవర్ స్త్రీ/పు॥ కావలెను. క్రైస్తవ పెళ్ళి సంబంధాల కొరకు సంప్ర: 7989721270

■ గుంటూరు బ్రాడీపేట 8/1 మెయిన్ రోడ్డులో అరబిక్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం. సంప్ర॥ 9858595859, 9849977987

■ గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలోని షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు ఆఫీస్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. మంచిజీతం సంప్ర॥✆9160241177

■ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన క్యాషియర్లు, P/T వెయిటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. భోజన వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9573271161, 8143198968

■ గుంటూరు సిటీ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ బాయ్స్, రిసెప్షనిస్ట్, టెలి కాలర్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. మంచి జీతం: 8985422255, 8985322255

■ గుంటూరు టౌన్ ఆటోనగర్, ఏరియాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఎత్తు 5.5 పైన, డ్యూటీ: 12గం॥లు కు 12వేలు అన్‌డ్యూటీ ఫ్రీ మీల్స్. సంప్ర॥ 6302252056, 7286909727

■ Wanted Qualified / Graduate Lady Teachers to Teach all Subjects from I to V (Sal: Rs.8,000/- to Rs.12,000/-). Fluency in English is must. Sri Satya Sai Ideal School, Bapuji Road, Sangadigunta, Guntur-3, Ph: 0863-2222114

■ Wanted Field Collection Executives in Narasaraopet, Chilakaluripet, Sattenapalli & Guntur. Experience preferred. Salary + Incentives. 63004 90073, 90525 24750.

■ Wanted Exp, Dedicated, Hardworker & Inspirable teachers to teach Nur - 5th Lady Teachers & 6th to 10th (Subject teachers). GKR High School, A.T.Agraharam, Patabhipuram. GNT. Ph : 98850 28725 99591 27256

■ Wanted Receptionist cum Telecaller with computer knowledge Manvi Solutions, Beside Kritunga Restaurant, Stabhalaga- ruvu, Guntur ✆ 98855 51345, 96422 21345

■ WANTED TEACHERS: Maths, Phy, Bio (Higher) Pre-Primary in-charge. Attracative salary, Accommodation and Food. Contact: 77356 44121.

■ ఇంట్లో ఉంటూ వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ఏరియా బోయిన్‌పల్లి, హైదరాబాద్ సంప్రదించు ఫోన్ : 7013046377.

■ నరసరావుపేట: ప్రముఖ అగ్రికల్చర్ ఇంప్లిమెంట్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & జూనియర్ అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 7447374474

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391088931, 9246585901.

■ సిడ్స్ ఫార్మ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏదైనా డిగ్రీ (BSc-Chemistry బ్యాక్ గ్రౌండ్ ఉండి లేదా 1సం. ల్యాబ్ అసిస్టెంట్ అనుభవం గల డెయిరీ ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ Procurement వారు కావలెను. ఫోన్: 93466 21357, 8309080683 careers@sidsfarm.com

■ లేపాక్షి హెల్త్ కేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ. 18K. ఏజెంట్ కమీషన్. 6K ఫోన్ : 9640400078.

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9988568892, 9963489691.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయండి

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి


మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: సీఆర్డీఏ పరిధిలోని మంగళగిరి, పెదకాకాని, తుళ్లూరు, తాడేపల్లి ప్రాంతాల ప్రజలకు ఇచ్చిన ఇంటి స్థలాల్లో వచ్చే నెల 8న శంకుస్థాపన చేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు సర్వేకోడ్, ఆప్షన్-3 ఇళ్లకు కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేయించడంతోపాటు బ్యాంకు ఖాతాలు కూడా ప్రారంభించాలన్నారు. జియో ట్యాగింగ్ నిర్దేశించిన సమయానికే పూర్తి చేయాలన్నారు. లే అవుట్స్‌లో నిర్మాణాలకు కావల్సిన మౌలిక సదుపాయాలు విద్యుత్, నీరు, సర్వీస్ రోడ్లు ఇప్పటి నుంచే ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలకు బ్యాంకుల నుంచి రూ.35 వేలు రుణం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీఆర్డీఏ, జిల్లా అధికారులు నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాలరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

SALE (OR) LEASE
పల్నాడు జిల్లా, నరసరావుపేట - రావిపాడురోడ్‌లో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్ ఫేసింగ్‌కు 100 అడుగుల దూరంలో 1000 గజాలలో ఖాళీ స్థలం అమ్మబడును (లేదా) రెసిడెన్షియల్ కాలేజిలకు, స్కూల్స్‌కి కన్‌స్ట్రక్షన్ చేసి అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు సంప్రదించండి.
93933 36699
94403 29471

Walk-In-Interview
ఫోక్స్‌వ్యాగన్ గుంటూరు కార్ల షోరూమ్ నందు పనిచేయుటకు ఈ క్రిందివారు కావలెను.
• అకౌంటెంట్స్
అర్హత : B.Com చదివి, కనీసం 2 సం.లు TALLY నందు అనుభవం కలిగివుండాలి.
ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో 18, 19 & 20 జూన్, 2023 న ఉ.11 గం॥ల నుండి సా. 4 గం॥ల లోపు స్వయంగా సంప్రదించగలరు.
LM AUTO CARS PVT LTD
8978483222

ప్రీ-ఆడిట్ విధానంపై అవగాహన అవసరం

రాష్ట్ర ఆడిట్ సంచాలకులు హరిప్రకాష్

తెనాలిఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న ప్రీ-ఆడిట్ విధానంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు ఆర్.హరిప్రకాష్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో తెనాలి, పొన్నూరు, బాపట్ల, చీరాల, అద్దంకి మున్సిపాల్ కమిషనర్లు, నగర పంచాయతీల్లోని సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రీ ఆడిట్ విధానంలోని ఉపయోగాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్‌శాఖ ఉపసంచాలకులు నాగశ్రీనివాసరావు, తాడేపల్లి, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ అశోక్ మౌర్య, గుంటూరు, బాపట్ల జిల్లాల ఆడిట్ అధికారులు బి.ధనలక్ష్మి, కె.పద్మజ, తెనాలి మున్సిపల్ కమిషనర్ ఎం. జశ్వంతరావు, తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం
ఆర్.ఓ.సి.నెం.149/2022/జి2 | తేది: 16.06.2023
బహిరంగ వేలం నోటీసు
చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ కాసు వెంకటరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం.7 (జనరల్ కేటగిరి) మరియు షాపు నెం.14(స్వయం శక్తి సంఘాలకు) ప్రకాశం బిల్డింగ్-2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.31(జనరల్ కేటగిరి), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు రూము నెం.15(జనరల్ కేటగిరి), లకు బహిరంగ వేలం నిర్వహింపబడును.
కావున సదరు షాపు రూములను స్వాధీనము చేసిన నాటి నుండి 3సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది.24.06.2023 అనగా శనివారం ఉదయం 11.00గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచే గాని షాపు రూముల బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును.
గమనిక : మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనివేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.
సం/- కమీషనరు, చిలకలూరిపేట పురపాలక సంఘం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ కే.వీ. మల్లిక్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 7997211609

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

వీరికి: (1) మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), I) సస్పెండ్ చేయబడిన డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు, డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **II) శ్రీ బి. నాగభూషణ్ రావు (రిజొల్యూషన్ ప్రొఫెషనల్),** డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **(2) శ్రీ పాలేటి నాగేశ్వరరావు, తండ్రి శ్రీ పి.కృష్ణ మూర్తి, (3) శ్రీ పాలేటి కృష్ణమూర్తి చౌదరి, తండ్రి శ్రీ పి. నాగేశ్వరరావు, (4) శ్రీమతి పాలేటి పద్మజ, భర్త శ్రీ పాలేటి నాగేశ్వరరావు, (5) శ్రీ పాలేటి కృష్ణ సింధూర, తండ్రి పి.నాగేశ్వర రావు,** R/o ఫ్లాట్ నం. 504, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500082 (క్ర.నం. 2 నుండి 5 వరకు చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి), **(6) శ్రీ చుక్కపల్లి శివ రామ పుల్లయ్య, తండ్రి శ్రీ సిహెచ్.రాఘవయ్య, (7) శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్. శివరామ పుల్లయ్య** R/o డోర్ నం. 7-5-27, చదలవాడ, కృష్ణయ్య స్ట్రీట్, గంగానమ్మ స్ట్రీట్ దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా-522201 (అం.ప్ర.) (క్ర.నం. 6 మరియు 7 చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి), **(8) శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె. రమేష్‌బాబు, (9) శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ తండ్రి స్వర్గీయ శ్రీ కె. రమేష్‌బాబు** R/o ఫ్లాట్ నం. 410, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్-500082 (క్ర.నం. 8 మరియు 9 చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి) ఇ-మెయిల్స్

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, చాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని అవి దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ ఆ విధంగానే" "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అదే స్థితిలో" 12.07-2023**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్, ఉమ్మడి, విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీల పైన లయబిలిటీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 3 కన్సార్టియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి **15.06.2022 నాటికి రూ. 91,94,52,059.68 (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 16.06.2022 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుసంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు** మొదలైనవి (రుణగ్రహీత /గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఆస్తుల వేలం అమ్మకం ద్వారా ఏదైనా మొత్తం రాబట్టుకోబడితే ఆ మొత్తం తగ్గించి). రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి :

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ: ఆస్తి నం.1 (ఎ) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, అం.ప్ర. వద్ద ఉన్నవి : స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె. రమేష్‌బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్దగల RS No. 752/1 లో **304 చ.గజాలు లేదా 254 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి** యావత్తు. **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం. 13253/2006 తేది 06.10.2006 ప్రకారం: **తూర్పు:** శ్రీమతి కె.లోహిత కృష్ణా ఆస్తి (30'-7"), **పశ్చిమం:** విజయవాడ నుండి నూజివీడు రోడ్డు (35'-0"), **దక్షిణం:** శ్రీ ధన్నపనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (96'-4"), **ఉత్తరం:** శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (79'-6")

ఆస్తి నం.1 (బి) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, అం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె. రమేష్‌బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో **302 చ.గజాలు లేదా 252.5 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి** యావత్తు. **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం. 13254/2006 తేది 06.10.2006 ప్రకారం: **తూర్పు:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** శ్రీమతి కన్నెధార భారతి సుధ ఆస్తి (30'-7"), **దక్షిణం:** శ్రీ ధన్నపనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (89'-6"), **ఉత్తరం:** శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (89'-6") (ఆస్తి 1(ఎ) మరియు 1(బి) - ఉమ్మడి అమ్మకం).

రిజర్వు ధర: రూ. 99,00,000/- బయానా: రూ. 9,90,000/- వేలం తేది: 12-07-2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.04.00 గం. వరకు బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

ఆస్తి నం. 2 : "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని: శ్రీ చుక్కపల్లి శివరామ పుల్లయ్య తండ్రి రాఘవయ్య. గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రార్, తెనాలి వద్ద నమోదు చేయబడింది. **గుంటూరు జిల్లా, తెనాలి, గంగానమ్మపేట, అంజనేయ నగర్,** 9వ వార్డు, 1వ బ్లాక్, టౌన్ సర్వే నం. 23-1 క్రింద ఉన్న అన్ని సంబంధిత అనుభోగ హక్కులతో పూరి గుడిసె మరియు "పశ్చిమం వైపు రోడ్డు"తో పాటు డోర్ నం. 7-5-1 (పాత), 7-5-26 మరియు 7-5-27 (కొత్త)తో 1264.60 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనం మరియు 0.31 సెంట్లు లేదా **1500 చ.గ.ల** విస్తీర్ణం గల భూమి యావత్తు. **సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 1911/1975 తేది : 11.07.1975 ప్రకారం : తూర్పు :** శ్రీ జాస్తి తాతయ్యకు చెందిన ఇంటి స్థలం (88'.0"), **పశ్చిమం :** మున్సిపల్ రోడ్డు (88'.0"), **ఉత్తరం :** శ్రీ రంగినేని కామేశ్వరమ్మకు చెందిన స్థలం (135'.0"), **దక్షిణం :** శ్రీ జెట్టి సీతారామయ్యకు చెందిన స్థలం (136'.0"). **(గమనికను చూడండి).**

రిజర్వు ధర: రూ. 7,10,00,000/- బయానా: రూ. 71,00,000/- వేలం తేది: 12-07-2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.04.00 గం. వరకు బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 3 : గున్నంపల్లి గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, అం.ప్ర. వద్ద గల భూమి. స్థిరాస్తి యజమాని : ఎస్‌ఆర్‌ఓ. వద్ద నమోదై ఉండి మెసర్స్ శ్రీమతి పాలేటి పద్మజ భర్త శ్రీ పాలేటి నాగేశ్వరరావు. పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదై ఉండి, అం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకాతిరుమల మండలం, గున్నంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్.నం. 239/4ఎ లోని ఎ. 5.34 సెంట్లలోని ఎ. 1.92 సెంట్ల దక్షిణం వైపు, ఎ. 0.50 సెంట్లు (0.202 హెక్టార్లు) విస్తీర్ణం గల భూమి యావత్తు. **సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 69/2012, తేది : 04.01.2012 ప్రకారం : తూర్పు :** శ్రీ గారపాటి సూర్యారావు మరియు ఇతరుల భూమి ఆర్.ఎస్.నం. 239/6ఎ, **దక్షిణం :** మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్.నం. 239/4బి, **పశ్చిమం :** గారపాటి చంద్రారావు భూమి, **ఉత్తరం :** మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్. నం. 239/4ఎ.

రిజర్వు ధర: రూ. 46,00,000/- బయానా: రూ. 4,60,000/- వేలం తేది: 12-07-2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.04.00 గం. వరకు బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)** వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ శ్రీ వి.ఎస్.వి. సత్యనారాయణ, మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, ఫోన్ : 8885552284, మొబైల్ : 9440836500 వారిని సంప్రదించవచ్చును మరియు **అధీకృత అధికారి, శ్రీ కే.వీ. మల్లిక్, చీఫ్ మేనేజర్, SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 7997211609** వారిని కూడా సంప్రదించవచ్చును.

• **అస్తి నం.2లో (అంజనేయ నగర్, గంగానమ్మపేట్, తెనాలి)** ఎస్‌ఆర్‌బి ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు SBI SAMB సికింద్రాబాద్ వారి మధ్య SA No 250/2021, DRT, విశాఖపట్నం వారు వేలం అమ్మకంతో ముందుకు కొనసాగడానికి అనుమతినిచ్చారు. భౌతిక స్వాధీనత లీజు కాల వ్యవధి పూర్తి అయిన తరువాత 11-10-2023 తేదీన ఇవ్వబడుతుంది. పెద్యూలు ఆస్తి యొక్క స్వాధీనత నిర్మాణాత్మక డెలివరీ రూపంలో ఉంటుంది. **అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.**

తేది : 17-06-2023, ప్రదేశం : హైదరాబాద్ | అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా